## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

* కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రిక కు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను
* బాన్సువాడ టౌన్, కామారెడ్డి టౌన్, కామారెడ్డి ఆర్సి, బిచ్కుంద, బీర్కూర్, తాడ్వాయి, లింగంపేట, నస్రుల్లాబాద్, మండలాలకు రిపోర్టర్లు కావలెను

సి విద్యార్హత ఉంటే సరిపోతుంది. మిగతా వివరాలకు క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**96665 56646**





# ప్రజాజ్యోతి

నిజామాబాద్ కామారెడ్డి

మంగళవారం 25-11-2025 | పేజీలు : 9



# ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కల సాకారం

*** ఎలారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు...**

7లో



నాగిరెడ్డిపేట్,నవంబర్24(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని బేజ్గం చెరువు తండా గ్రామానికి చెందిన రామావత్ జెమిని నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం రోజున గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.కాగా ఈ గృహ ప్రవేశానికి





* రానున్న ఎన్నికల నేపథ్యం

: ఆర్.రాంమ్మూర్తి

# ప్రతిఒక్కరిలో రాజకీయచైతన్యం రావాలి

రామారెడ్డి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి) : ప్రస్తుత భారతీయ సమాజంలో ఎందరో విద్యావేత్తలు, మేధావులు, ధనవంతులున్న ప్రతి ఒక్కరు పాలకవర్గ అదినాయకత్వంలో పనిచేయాల్సిందే.మనది గొప్ప ప్రజాస్వామిక దేశం.అందులో ప్రపంచంలోనే అతి పెద్ద దృఢ,లిఖిత రాజ్యాంగం కలదు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్.. నిమ్న, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు మేలుచేయుటకు,వారికి పా ల క వ ర్గం లో చో టు క ల్పిం చ డా ని కి అవకాశాలు కల్పించారు.కానీ రాజ్యాంగంలోని లొసుగులను పయోగించుకుంటూ, ఎప్పటి కప్పుడు వారికి అనుకూలమైన సవరణలు చేసుకుంటూ, ప్రజా స్వామ్యంలో జరిగే ఎన్నికలకు డబ్బున్న వారికి అవకాశాలు కల్పించే విధంగా వాతావరణాన్ని కల్పించి, నేటికి ఇంత శాస్త్ర,సాంకేతిక అభివృద్ధిగావించిన పేదప్రజలకు పాలకవర్గంలోకి రానివ్వకుండా జాగ్రత్తలు వహిస్తూ,అల్ప సంఖ్యాక ప్రజలు పెత్తనం చెలాయిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.!

*** కుల ప్రాతిపదికన సమాజంలో విభిన్న కులాలలో...!**

చదువుకున్న మేధావులు రాజ్యాంగాన్ని అర్థం చేసుకొని, తమహక్కుల సాధనకై, తమ ప్రజలను మమేకం చేసుకుంటూ, చైతన్య పరుస్తూ ముందడుగువేసే ప్రయత్నంలో విభ జించి పాలించు అనే ధోరణితో ఎక్కడికక్కడ వర్గాలుగాచీల్చి, అనైక్యతకు పాల్పడుతూ, నామ మాత్రంగా అరకొర అవకాశాలు కల్పిస్తూ, ఎలాంటి నిర్ణయాధికారాలు తీసుకోకుండా,ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నారనడంలో నిజం

తరువాయి 5లో



# విద్యుత్ శాఖకు ధన్యవాదాలు

జక్రాన్ పల్లి , నవంబర్ 24 ప్రజా జ్యోతి : జక్రాన్ పల్లి మండలం లక్ష్మాపూర్ గ్రామానికి సంబంధించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ 100 కేవి పాడవడంతో గ్రామ ప్రజలకు నిరంతరమైన విద్యుత్ ఇవ్వడానికి నూతన 100 కే విని ఇచ్చిన AE గారికి మండల విద్యుత్ శాఖ అధికారులకు గ్రామ లైన్మెన్ శివ , గ్రామ వీడిసి కమిటీ సభ్యులకు , గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు .





# ఇసుక సరఫరా డబ్బులు నేరుగా ట్రాక్టర్ యజమానులకే చెల్లించాలి

- **తహశీల్దార్ కు వినతి పత్రం అందజేసిన ట్రాక్టర్ యజమానులు**

నాగిరెడ్డిపేట్, నవంబర్24 (ప్రజాజ్యోతి): ఇందిరమ్మ ఇండ్లకు తరలిస్తున్న ఇసుక డబ్బులను నేరుగా ట్రాక్టర్ యజమానులకే చెల్లించాలని సోమవారం ట్రాక్టర్ యజమానులు మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండలంలోని పోచారం గ్రామం నుండి వివిధ గ్రామాలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కొరకు ఇసుకను సరఫరా చేయాలనీ,అధికారులు గ్రామస్థుల సమక్షంలో నిర్ణయించి,ఇందిరమ్మ ఇళ్ల పర్మిషన్ పేరిట ఇసుక ట్రాక్టర్లు తరలిస్తున్నామని,గ్రామంలో ఒక ట్రిప్పుకు రూ.2500,ఇతర గ్రామాలకు రూ.3500 ధరతో రవాణా చేయాలనీ నిర్ణయించడంతో రవాణా చేస్తున్నామని,కానీ కొందరు వ్యక్తులు మాకు వచ్చే డబ్బులో కోతవిధించాలని చూస్తున్నారని అలా జరగకుండా నేరుగా ట్రాక్టర్ యజమానులకే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు పాల్గొన్నారు.



# విద్యార్థులు శాస్త్రీయ దృక్పతాన్ని అలవర్చుకోవాలి

* **జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : సోమవారం స్ప్రింగ్ ఫీల్డ్స్ హై స్కూల్ లో జరుగుతున్న జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన లో కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించి విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగ ఎగ్జిబిట్లను అభినందిస్తూ కామారెడ్డి జిల్లాలలో అట్టహాసంగా 550 ప్రాజెక్టులు, ఇన్స్పైర్లో 91 ప్రాజెక్టులు పాల్గొనడం పిల్లల్లో ఉన్న శాస్త్రీయ దృక్పథానికి నిదర్శనమని తెలుపుతూ, ప్రతి విద్యార్థి వారిలో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసే ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని శాస్త్రీయ దృక్పథాన్ని శాస్త్రీయ ఆలోచనను పెంపొందించుకునే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరామిరెడ్డి వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు పాల్గొన్నారు.

# వ్యసేక్టమి అవగాహన సదస్సు

* **పురుషులకు నిర్వహించే కుటుంబ నియంత్రణ ఆపరేషన్**
* **జనాభా నియంత్రణ కు మరో మార్గం**
* **ప్రపంచ దేశాల్లో జనాభాలో భారత్ రెండో స్థానం**



భిక్కనూరు, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : భిక్కనూరు మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి దివ్య ఆధ్వర్యంలో పురుషుల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఆపరేషన్ పురుషులు చేసుకోవడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని, స్త్రీలతో పోల్చుకుంటే, పురుషులకు ఈ ఆపరేషన్ చేయించుకోవడం వల్ల ఎటువంటి ఇబ్బంది ఉండకపోగా కేవలం ఐదు నిమిషాల్లో మాత్రమే పూర్తి అవుతుందని అన్నారు. స్త్రీలలో సహజ ప్రసవాలు తక్కువ కావడం వల్ల ఆపరేషన్ ద్వారా బిడ్డకు జన్మనివ్వడం వల్ల తర్వాత వచ్చే అనారోగ్య సమస్యలను తట్టుకునే శక్తి సన్నగిల్లుతుంది కాబట్టి ప్రసవం కోసం చేసే ఆపరేషన్లే కాకుండా వేరే ఏదైనా ఆపరేషన్లు చేయాల్సి వచ్చినప్పుడు చాలా తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాబట్టి కుటుంబ సురక్షణ కొరకు పురుషుడు చేసుకోవడం చాలావరకు సురక్షితమని వైద్యాధికారి దివ్య అవగాహన సదస్సులో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి వెంకటరమణ మండలంలోని అన్ని ఉప కేంద్రాలలో పురుషుల కుటుంబ నియంత్రణ ఆపరేషన్ గురించి అవగాహన కల్పిస్తూ, ప్రజల్లో ఉన్న అపోహలను తొలగిస్తూ అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లు అక్రమ రవాణా కేసులో

## ఇద్దరికీ ఒక్కోకరికి 5,000 రూపాయల జరిమానా విధింపు

* **మద్నూర్ పోలీసుల దర్యాప్తుతో కల్లు అక్రమ రవాణా కేసు రుజువు.**
* **జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర వెల్లడి**



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : విశ్వసనీయ సమాచారం మేరకు వారం రోజుల క్రితం ఎం హెచ్ 26టి 8149 నంబరు గల ఆటోలో ఇద్దరు వ్యక్తులు సలాబత్‌పూర్ నుండి దెగ్లూర్ వైపు అనుమతి లేకుండా కల్లు ప్యాకెట్లను రవాణా చేస్తున్నారని తెలిసి, మద్నూర్ ఎస్ హెచ్ ఓ మరియు సిబ్బంది వెంటనే సలాబత్‌పూర్‌లోని తుల్జాహి మెకానిక్ షెడ్ వద్ద ఆటోను ఆపి తనిఖీ చేయగా, గన్నీ బ్యాగుల్లో పదులుగా కల్లు ప్యాకెట్లు ఉన్నట్లు గుర్తించారు. వీరిని విచారణ జరిపి, అమ్మకం లేదా నిల్వకు అవసరమైన చెల్లుబాటు అయ్యే అనుమతులు ఏవీ చూపించలేకపోవడంతో మద్నూర్ పోలీస్ స్టేషన్‌లో సూమోటో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పరిశోధనలో భాగంగా గ్రామస్తులను విచారించి A1: ఆటో డ్రైవర్ బందర్వార్ మొగులాజీ తండ్రి, హుల్లాజీ, దెగ్లూర్, A2: నిమ్మాళ్వార్ సంజయ్ తండ్రి, హన్మంత్ రావు, దెగ్లూర్, వీరిని నేరస్తులుగా గుర్తించి అరెస్టు చేయడం జరిగింది. ఇట్టి విషయములో నిందితులపై కోర్టులో అభియోగ పత్రం వేయడం జరిగింది. కేసులో సాక్షులను విచారించి, సాక్ష్యాదారాలను పరిశీలించి కేసు రుజువు కావడం జరిగినదని బిచ్కుంద జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ జె. వినీల్ కుమార్ నిందితులకు ఒక్కోకరికి 5,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగినది. పోలీస్ తరపున వాదన వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేష్ గౌడ్, ఈ కేసును సరియైన పద్ధతిలో విచారణ చేసిన మద్నూర్ ఎస్‌హెచ్‌ఓ యం. కాశీనాథ్, ప్రస్తుత ఎస్‌హెచ్‌ఓ విజయ్ కొండ, కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఏఎస్సై రామేశ్వర్ రెడ్డి, సీడీఓ కె. ఓంకార్ గార్లను జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# గాంధారి కుర్రాడికి జాతీయ స్థాయిలో వెండి పతకం

గాంధారి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : దేశ రాజధాని ఢిల్లీ అలీపూర్‌లో జాతీయ బాక్సింగ్ డెవలప్మెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో, ఎస్.ఎం. బాక్సింగ్ క్లబ్ నిర్వహించిన 8వ జాతీయ యూత్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో గాంధారి మండల యువ క్రీడాకారుడు ప్రతిభ నిరూపించాడు.గాంధారి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అర్జున్ గజానంద్ దేశముఖ్ (65 కేజీ విభాగం) ఫైనల్ రౌండ్ వరకు అద్భుతంగా ప్రదర్శించి, ఉత్తరాఖండ్ క్రీడాకారుడితో ఉత్కంఠభరిత పోరులో సిల్వర్ మెడల్ సాధించాడు. ఈ నెల 21 నుంచి 24 వరకు జరిగిన ఈ పోటీల్లో దేశవ్యాప్తంగా వందలాది యువ బాక్సర్లు పాల్గొన్నారు. అర్జున్ ప్రస్తుతం హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని అర్చన బాక్సింగ్ క్లబ్లో కోచ్ సంతోష్ మార్గదర్శకత్వంలో శిక్షణ పొందుతున్నాడు. "అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు పతకాలు తేవడమే లక్ష్యం" అని కోచ్ తెలిపారు.అర్జున్ విజయంపై మాజీ జెడ్పీటీసీ హరలే తానాజీ రావు, వాలీబాల్ కోచ్ లక్ష్మణ్ రాథోడ్ అభినందనలు తెలియజేశారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్థులు అర్జున్‌కు ఘన స్వాగతం పలుకుతూ అతని ప్రతిభను కొనియాడారు. గాంధారి యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంలో అర్జున్ సాధించిన ఈ వెండి పతకం మరొక స్ఫూర్తిదాయక ఘట్టంగా నిలిచింది.



# గాంధారి మండలంలో ఘనంగా ఇందిరమ్మ చీరల పంపిణీ



గాంధారి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు గాంధారి మండలంలో సోమవారం రోజు పలుగ్రామాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహించారు. గ్రామాల వ్యాప్తంగా మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గౌరారం గ్రామంలో జరిగిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కమ్మరి సంగమేష్, యూత్ ఉపాధ్యక్షులు మేందే లక్ష్మణ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు శ్యామకూర సాయిరాం, యూత్ ఉపాధ్యక్షులు చాకలి గంగారం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు గాజుల రాములు, గైని శంకర్, షేక్ ఇస్మాయిల్, గాజుల ఆంజనేయులు, ఎడ్ల గంగారం, అహ్మద్ తదితరులు హాజరయ్యారు. మహిళలకు చీరలను అందజేస్తూ నాయకులు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.అదే రోజు మండలంలోని ముదేల్లి గ్రామంలో ఇంటింటికీ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాగుల మోహన్ యాదవ్ పాల్గొని చీరలను అందజేశారు. కార్యక్రమంలో మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, నాయకులు పెద్దకాపు సాయిలు, పెద్దరాజు, బంధుసాబ్, చంద్రం పటేల్, చిన్న రాజు, కుమ్మరి నారాయణ, చాకలి బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని మేడిపల్లి గ్రామంలో కూడా సోమవారం ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం సజావుగా నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు కార్యక్రమంలో పాల్గొని చీరలను స్వీకరించారు.



# ఘనంగా మహాదేవ్ పల్లి పోతంగల్ లో ఇందిరమ్మ చీరల పంపిణీ

గాంధారి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : గాంధారి మండలంలోని మహాదేవ్ పల్లి, పోతంగల్ గ్రామాల్లో సోమవారం రోజున ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై చీరలను పొందారు.ఈ కార్యక్రమానికి మండల సమైక్య ఏపిఎం ప్రసన్న కుమార్, సీసీలు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ సంఘం పాలకవర్గ సభ్యులు హాజరయ్యారు. అధికారులు గ్రామస్తులకు చీరలను అందజేస్తూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.గ్రామ ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలుపగా, స్థానిక మహిళలు చీరల పంపిణీ కార్యక్రమాన్ని అభినందించారు. కార్యక్రమం సజావుగా నిర్వహించేందుకు సహకరించిన కార్యకర్తలకు అధికారులు ధన్యవాదాలు తెలిపారు.

# ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

* **మున్సిపల్ కమిషనర్ మహేష్**
* **ఇన్ ఫినిటి స్కూల్ విద్యార్థులను అభినందించిన మున్సిపల్ కమిషనర్**



ఎల్లారెడ్డి, నవంబర్ 24(ప్రజా జ్యోతి) : ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించి పర్యావరణాన్ని రక్షించాలని ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ అన్నారు. సోమవారం సింగిల్ యూజ్ కవర్లతో జరిగే అనర్థాలపై ఎల్లారెడ్డి పట్టణంలోని ఇన్ ఫినిటి పాఠశాల విద్యార్థులు గాంధీచౌక్ వద్ద నృత్యలతో అవగాహన కల్పించారు. భవిష్యత్ తరాలు సురక్షితంగా జీవించాలంటే ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా తిరస్కరించాలంటూ విద్యార్థులు వివిధ రకాల ప్లాస్టిక్ కవర్లు చేతులకు కట్టుకొని ప్రదర్శించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహేష్ మాట్లాడుతూ.. ప్రకృతిని గౌరవిస్తూ కలుషితం కాకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రభుత్వం ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని నిషేధించిందని, ప్రజలు గమనించాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించామని, 75 మైక్రాన్స్ కంటే తక్కువగా ఉండే ప్లాస్టిక్‌ను వ్యాపారులు, వినియోగదారులు ఉపయోగించకూడదని తెలిపారు.సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి పౌరు డి సామాజిక బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్లాస్టిక్ వస్తువులకు ప్రత్యామ్నాయంగా భూమిలో కలసిపోయే విస్తరాకు ప్లేట్స్, మట్టిపాత్రలు, పేపరు, క్లాతబ్యాగ్స్, స్టీల్ ప్లేట్ లు వాడుతూ ప్రతి ఒక్కరి బాధ్యతగా పర్యావరణాన్ని రక్షించాలని కొరకు. ఇన్ ఫినిటి పాఠశాల విద్యార్థులు చేసిన విన్నూత ఆలోచన బాగుందని అభినందించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ విద్యార్థులకు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళా శక్తి చీరల పంపిణీ


రామారెడ్డి, 24 నవంబర్ (ప్రజాజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామంలో చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రామారెడ్డి మండల మాజీ జెడ్పిటిసి నా రెడ్డి మోహన్ రెడ్డి,మద్దికుంట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలరాజు బీసీ సెల్ మండల అధ్యక్షులు బండి ప్రవీణ్, పంచాయతీ సెక్రెటరీ నరేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహిళా శక్తి చీరల పంపిణీ

* **కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్**

రామారెడ్డి నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలో సోమవారం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల సందర్భంగా ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ ఆదేశాల మేరకు రామారెడ్డి మండల కేంద్రంలోని రైతు వేదిక ప్రాంగణంలో ఇందిరమ్మ చీరల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామారెడ్డి అధికారులు, అనధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు ,గ్రామ మహిళా సంఘం సభ్యులు,పాల్గొనడం జరిగింది.





## అయ్యప్ప ఆలయంలో
# ఘనంగా అయ్యప్ప పడిపూజ

ఎల్లారెడ్డి, నవంబర్ 24, (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి పట్టణంలోని స్థానిక హరిహర పుత్ర అయ్యప్ప స్వామి ఆలయంలో, సోమవారం మధ్యాహ్నం 18వ మెట్టు గురుస్వామి ఉక్కల్ కర్ రాజేందర్ నాథ్ స్వామి అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయ పూజారి గురుస్వామి ముత్యాల శ్రీనివాసరావు స్వామి రాజేందర్ నాథ్ స్వామిచే పడిపూజను శాస్త్రోక్తంగా చేయించారు. స్వామి వారి దివ్య మంగళ విగ్రహానికి పది రకాల అభిషేకాలు చేయించి, పదినెట్టంబడి 18 మెట్లకు పడి పూజలు చేసి, పడి పై కర్పూర జ్యోతులు వెలిగింపజేసి మంగళ హారతులతో పూజా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. స్వామి వారికి అభిషేకాలు చేస్తున్న సమయంలో అయ్యప్ప స్వాముల భజన పాటలతో ఆ ప్రాంతం మార్మోగింది. అనంతరం అయ్యప్ప మాలా ధార స్వాములకు భిక్ష (అన్న ప్రసాదం) ఏర్పాటు చేశారు. అలాగే పడి పూజ కార్యక్రమానికి చుట్టూ ప్రక్కల మండలాల నుంచి స్వాములు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. భిక్ష అనంతరం మాలాధార స్వాములకు గురుస్వామి కుటుంబ సభ్యులు స్వామి పాదం తీసుకున్నారు. పడి పూజ మహోత్సవానికి ఆలయ కమిటీ చైర్మన్ మాజీ మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మాజీ సర్పంచ్ పప్పు వెంకటేశం తో పాటు అయ్యప్ప గురు స్వాములు ముదిగొండ చంద్రం స్వామి, బొందుగుల నాగేశ్వర్ రావు స్వామి, కృష్ణారెడ్డి స్వామి, నుసుగొండ శ్రీనివాస్ స్వామి, ఈశ్వర్ గౌడ్ స్వామి, ఓర భీమన్న స్వామి, రాచకొండ హరిబాబు స్వామి, అమృత్ స్వామి, డాక్టర్ సాయిలు స్వామి, మురళీ స్వామి, ఈశ్వర్ దాస్ స్వామి, యాదగిరి స్వామి, తరుణ్ స్వామి, పుట్టి గోపాల్ స్వామి, సందీప్ స్వామి, సనీత్ స్వామి, భూంగారి రాము కన్నె స్వామి, తదితర స్వాములతో పాటు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మద్నూర్ ఎస్ఐగా
# జి రాజు బాధ్యతలు స్వీకరణ

జుక్కల్ ఆర్సి, నవంబర్ 24, ప్రజా జ్యోతి : మద్నూర్: స్థానిక పోలీస్ స్టేషన్‌లో కొత్త ఎస్సైగా జి. రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ గత కొంతకాలంగా ఎస్సైగా విధులు నిర్వహించిన విజయ్ కొండను జిల్లా పోలీసు అధికారులు బిబిపేటకు బదిలీ చేసిన నేపథ్యంలో, వీఆర్‌లో ఉన్న రాజును మద్నూర్‌కు నియమించారు. బాధ్యతలు చేపట్టిన అనంతరం ఎస్ఐ రాజు మాట్లాడుతూ మండలంలో పేకాట, ఇసుక అక్రమ రవాణా వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుంటానని స్పష్టం చేశారు. శాంతిభద్రతలు కాపాడడంలో ప్రజలు, గ్రామ పెద్దలు, పోలీసు సిబ్బంది అందరూ సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. తర్వాత మండలం




లోని గ్రామాల పరిస్థితులు, సమస్యలు, నేరాలపై సమాచారం సేకరించేందుకు సంబంధిత పోలీసు సిబ్బందితో సమావేశం నిర్వహించారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ రాజును సిబ్బంది ఘనంగా సన్మానించారు.

# మహిళా శక్తికి కాంగ్రెస్ ప్రభుత్వ అండ

*** అన్ని రంగాల్లో ముందుకు రావాలని సీఎం రేవంత్ ఆకాంక్ష**



రాజంపేట నవంబర్ 24 (ప్రజా జ్యోతి) : ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలం కొండాపూర్ గ్రామంలో సోమవారం నిర్వహించిన ఇందిరమ్మ చీరాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పాల్గొన్నారు. మహిళా సంఘాలకు ఇందిరమ్మ చీరలను అందజేస్తూ మాట్లాడిన ఆయన... రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి మహిళ స్వావలంబనతో ఎదగాలనే లక్ష్యంతో ప్రత్యేక పథకాలు అమలులోకి తెచ్చిందని తెలిపారు. మదన్ మోహన్ రావు మాట్లాడుతూ "మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వచ్చి విజయాలు సాధించడం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి కోరిక. మహిళల ఆర్థికాభివృద్ధికి వడ్డీలేని రుణాలు, స్వయం సహాయక సంఘాలకు అనేక సౌకర్యాలు కల్పిస్తున్నాం" అని అన్నారు. మహిళా సంఘాలకు భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు మండలంలో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. కొండాపూర్ గ్రామంలో మహిళా సంఘాల కార్యకలాపాల కోసం ప్రత్యేక భవనం త్వరలో నిర్మాణం చేపట్టనున్నట్లు హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి నాలుగు ప్రధాన ఇరిగేషన్ ప్రాజెక్టులకు ₹27,000 కోట్ల ప్రతిపాదనను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి పంపినట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అలాగే ఆర్గొండ గ్రామం నుండి కొండాపూర్ వరకు డబుల్ రోడ్డు ఆమోదం కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జానకి, ఎంపీడీవో బాలకృష్ణ, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, ఏపీఎం రాజారెడ్డి, ఏపీవో శృతి, మహిళా సంఘాల అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెడ్డి సంఘ భవన భూమి పూజ

*** పాల్గొన్న ఎమ్మెల్యే**



రాజంపేట నవంబర్ 24 (ప్రజా జ్యోతి) : రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలోని రెడ్డి సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు రెండవ విడత ఇచ్చిన మాట ప్రకారం సంఘ భవన నిర్మాణానికి సంబంధించిన భూమి పూజా కార్యక్రమంలో కామారెడ్డి శాసన సభ్యుడు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో పరస్పర సంభాషణలో భాగంగా మాట్లాడిన ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి గ్రామ అభివృద్ధికి, ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. తలమడ్ల గ్రామానికి రెడ్డి సంఘ భవనం అత్యవసరమని, భవనం నిర్మాణం త్వరగా పూర్తి కావడానికి మండల స్థాయిలో మద్దతు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల బీజేపీ అధ్యక్షుడు సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ యాదవ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రటరీ నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా జనరల్ సెక్రటరీ గంగారెడ్డి, గ్రామ అధ్యక్షుడు రాజిరెడ్డి, నాయకులు సాయి రెడ్డి, రమేష్, బూత్ అధ్యక్షులు బాలయ్య, సంజీవరెడ్డి, చంద్రం, లింగం, వెంకటస్వామి, అమర్నాథ్ రెడ్డి, రామ్ రెడ్డి, రెడ్డి సంఘ సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేప కట్టే అక్రమ రవాణా ట్రాక్టర్ స్వాధీనం




కమ్మర్ పల్లి, నవంబర్ 24, ప్రజా జ్యోతి : కమ్మర్‌పల్లి మండలంలో అటవీశాఖ అధికారులు అక్రమము గా తెస్తున్న వేపకట్టే ట్రాక్టర్ పట్టుకొని సీజు చేసినట్లు అధికారులు తెలిపారు. అధికారుల తెలిపిన వివరాల ప్రకారం, ఎఫ్.ఓ.ఆర్ అందించిన విశ్వసనీయ సమాచారం మేరకు రాత్రి 8:30 గంటల సమయంలో కమ్మర్‌పల్లి గ్రామ పరిసరాల్లో వేపకట్టేను ట్రాక్టర్‌లో తరలిస్తుండగా రేంజ్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ వరుణు లు పట్టుకున్నారు. ట్రాక్టర్ యాజమని అరేపేట గ్రామానికి చెందిన పతంగి సంపత్ గౌడ్ పై కేసు నమోదు చేసి ను ట్రాక్టర్‌ను అటవీ రేంజ్ ఆఫీస్ కాంప్లెక్స్‌కు తరలించినటులు రేంజ్ అధికారి రవీందర్ తెలిపారు. అటవీ వనరుల సంరక్షణపై ఎవరూ నిబంధనలు ఉల్లంఘించరాదని స్పష్టం చేస్తూ, ఇటువంటి అక్రమ రవాణా లేదా వృక్షాల నరికివేతలో పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ హెచ్చరించారు.

# ప్రతిఒక్కరిలో రాజకీయచైతన్యం రావాలి

*** రానున్న ఎన్నికల నేపథ్యం**

*** ఆర్.రాంమ్మూర్తి**

రామారెడ్డి నవంబర్ 24 (ప్రజా జ్యోతి) : ప్రస్తుత భారతీయ సమాజంలో ఎందరో విద్యావేత్తలు, మేధావులు, ధనవంతులున్న ప్రతి ఒక్కరు పాలకవర్గ అదినాయకత్వంలో పనిచేయాల్సిందే. మనదిగొప్పప్రజాస్వామికదేశం.అందులో ప్రపంచంలోనే అతి పెద్ద దృఢ,లిఖిత రాజ్యాంగం కలదు. ఆనాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్..నిమ్న,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు మేలుచేయుటకు,వారికి పాలకవర్గంలోచోటుకల్పించడానికి అవకాశాలు కల్పించారు. కానీ రాజ్యాంగంలోని లొసుగులను పయోగించుకుంటూ, ఎప్పటికప్పుడు వారికి అనుకూలమైన సవరణలు చేసుకుంటూ, ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలకు డబ్బున్న వారికి అవకాశాలు కల్పించే విధంగా వాతావరణాన్ని కల్పించి, నేటికి ఇంత శాస్త్ర,సాంకేతిక అభివృద్ధి గావించిన పేదప్రజలకు పాలకవర్గంలోకి రానివ్వకుండా జాగ్రత్తలు వహిస్తూ,అల్ప సంఖ్యాక ప్రజలు పెత్తనం చెలాయిస్తున్నారనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.!

*** కుల ప్రాతిపదికన సమాజంలో విభిన్న కులాలలో...!**

చదువుకున్న మేధావులు రాజ్యాంగాన్ని అర్థంచేసుకొని, తమహక్కుల సాధనకై, తమప్రజలను మమేకం చేసుకుంటూ, చైతన్య పరుస్తూ ముందడుగువేసే ప్రయత్నంలో విభజించి పాలించు అనే ధోరణితో ఎక్కడికక్కడ వర్గాలుగాచీల్చి, అనైక్యతకు పాల్పడుతూ, నామమాత్రంగా అరకొర అవకాశాలు కల్పిస్తూ, ఎలాంటి నిర్ణయాధికారాలు తీసుకోకుండా,ఉత్సవ విగ్రహాలుగా మారుస్తున్నా రనడంలో నిజంలేకపోలేదు. రాజ్యాంగపరంగా నామమాత్రంగాఎన్నికవుతున్నారు తప్పా! తమ ప్రజలకోసం చెయ్యాలనుకున్న పనులు చేయలేని పరిస్థితులు దాపురిస్తున్నాయనడంలో ఎలాంటి ఆవాస్తవంలేదు..!


*** విద్య, ఉద్యోగవకాశాలలో రాజ్యాంగపరంగా...!**

వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ, బడుగు,బలహీన వర్గాల ప్రజలు వివిధ రంగాలలో ఉన్నతమైన స్థానంలో నెలకొన్నారు. కానీ పుట్టిపెరిగిన నేపథ్యంలో మొదటగా తమకుటుంబాలను ఆర్థికంగా బలోపేతానికి కృషిచేస్తూ, ప్రస్తుతం నెలకొంటున్న పరిణామాల దృష్ట్యా, రాజకీయంగా ఎలాంటి సాహసాలకు పూనుకోవడం లేదనడంలో నిజంలేక పోలేదు. అక్కడక్కడ అరకొరగా సమాజ శ్రేయస్సు కాంక్షించి, రాజకీయంగా అడుగులు వేస్తూ, ప్రజలను చైతన్యవంతం చేయడానికి పూనుకుంటే, వారిపై రకరకాలుగా కక్ష్యసాధింపు కార్యక్రమాలకు నోచుకోని రాజకీయ మనుగడ లేకుండా చేయడానికి ప్రయత్నిస్తున్నారు. ఇంకెవరైనా ఇలాంటన్నింటిని ధైర్యంతో అధిగమించి, ముందుకెళితే ఏదో ఒకపార్టీకి ఆకర్షింపబడి, అనుకున్న లక్ష్యాల నెరవేరనకు నోచుకోలేక పోతున్నారు.

*** సమాజంలో మహిళలకు రాజ్యాంగపరంగా..!**

33శాతం రిజర్వేషన్స్ కలిగిఉన్నారు. గత కొంతకాలంగా పురుషులకు సరిసమానంగా అన్నిరకాల కార్యకలాపాలలో పాల్గొంటూ "మాకు ఎవరు సాటి లేరు" అని నిరూపిస్తూ, చట్టసభలలో 50శాతం రిజర్వేషన్స్ కావాలని పోరాడి పార్లమెంటులో సాధించారు. ఇక ముందు ఆచరణలోకి సైతం వచ్చేసిందే అని చెప్పుకోవచ్చు.కానీ క్షేత్రస్థాయిలో అక్కడక్కడ " ఆడచాటు మగపెత్తనం", రాజ్యాంగ పరంగా మహిళ ఎన్నికైన, వారిని అడ్డంపెట్టుకొని మగవారే అధికారం చెలాయిస్తూ, రాజకీయంగా ఎదగనించడం లేదనడంలో ఎలాంటి అబద్ధంలేదు."ఇంటికి దీపం ఇల్లాలు" అంటారు. ప్రస్తుతం అధికశాతం కుటుంబాలలో మహిళా నిర్ణయాలే శిరోధార్యం,అలాంటి కుటుంబాలే అభివృద్ధివైపు అడుగులు వేస్తున్నాయి అనడం సైతం జగమెరిగిన సత్యం. వారికి పూర్తి స్వేచ్ఛను ఇస్తే వారి తెలివిని రుజువు





చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. అంతెందుకు దేశానికి ఇందిరాగాంధీ ప్రధానిగా పగ్గాలు చేపట్టి, ఒక మహిళా శక్తి ఏంటో నిరూపించలేదా..? ప్రతిభాపాటిల్ దేశ ప్రథమ పౌరురాలుగా, రాష్ట్రపతిగా విధులు నిర్వహించలేదా..? సుష్మాస్వరాజ్ ప్రధాన ప్రతిపక్షనేతగా పనిచేయలేదా? షీలాదీక్షిత్,మాయావతి, జయలలిత,మమతా బెనర్జీ, వసుంధర రాజే, సుచేతా కృపాలాని, ఉమాభారతి, రబ్రీదేవి, ఆనందిబెన్ పటేల్ ఇలా వివిధ రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా,మంత్రులుగా,కేంద్ర మంత్రులుగా సేవలు చేయలేదా? చేస్తలేరా? అలాగే విభిన్న రంగాల లో స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకుంటూ అగ్రస్థానాలకు చేరుకున్న వారెందరో ఉన్నారు.అలాంటిది ప్రస్తుత రాజకీయాల పట్ల మహిళా మణులు దృష్టిసారించాల్సిన అవశ్యకత ఎంతైనా ఉన్నది.

*** నిస్వార్థపూరిత పాలన జరగాలంటే...!**

ముందుగా పౌరులందరికీ రాజకీయ చైతన్యంరావాలి, ప్రతి ఒక్కరికి రాజ్యాంగంపట్ల అవగాహన, హక్కులు,విధుల గురించి తెలిసి ఉండాలి. సమాజంలో ఎవరి జనాభా ఎంత? వారు పొందే అవకాశాలు ఎన్ని? జరగాల్సిన అభివృద్ధి ఎంత? ఆర్థిక వనరులు ఎలా ఉన్నాయి? తక్షణమే చేయాల్సిన కార్యకలాపాలు ఏమిటి? పాలక పక్షాలు అనుసరిస్తున్న తీరు ఎలా ఉంది? ఎక్కడ అన్యాయం జరుగుతుంది? వాటిని అరికట్టే మార్గాలు ఏమిటి? ప్రతిపక్షపాత్ర ఎలా ఉండాలి? ప్రసార సాధనాల పనితీరు ఎలా ఉండాలి? ప్రతిపౌరుడు బాధ్యతాయుతంగా ఎలా ప్రవర్తించాలి? సమయానికనుగుణంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకోవాలి? ఇలా పలురకాల అంశాలపట్ల ప్రతిపౌరుడికి అవగాహన ఉండాల్సిన అవసరం ఉన్నది.

*** అందుకే సామాజిక అంశాలు, రాజ్యాంగంపట్ల..!**

అవగాహన కల్పించే పాఠ్యాంశాలు, పాఠశాల విద్య నుండి వారివయసుకు తగినట్లుగా ప్రతితరగతిలో పొందుపరిచి, ప్రస్తుత వర్తమాన అంశాలపై ఆలోచింప చేసేవిధంగా బోధన కొనసాగాలి.అలాగే ప్రసారసాధనాల ద్వారా ప్రతి ఒక్కరిని చైతన్య పరిచే కార్యక్రమాలు చేపట్టాలి. శాస్త్ర,సాంకేతిక రంగాలలో వస్తున్నా పలు విప్లవాత్మకమైన మార్పులను ఆసరాగా చేసుకుని ప్రతి ఒక్కరిలో రాజకీయ చైతన్యం కలిగేలా, ప్రజాస్వామిక ఎన్నికల విధానంలో డబ్బులు ఖర్చు పెట్టే విధానానికి స్వస్తిపలికే పనులకు పూనుకోవాల్సిన బాధ్యత పాలకపక్షాలపైన ఎంతైనా ఉన్నది.

*** సమాజంలో అధికశాతంలో..!**

చదువుకున్న యువత ఉన్నది ప్రతి ఒక్కరి వద్ద స్మార్ట్ ఫోన్ ల సౌకర్యం ఉండి,అరచేతిలోనే ప్రపంచ విజ్ఞానాన్ని తెలుసుకునే వెసులు బాటున్నది. అలాంటి వనరుల్ని కాలక్షేపంకోసం వెచ్చించకుండా,రోజులో కొంత సమయాన్ని రాజకీయ చైతన్యం చేయడానికి మేధావులు ఇచ్చే సందేశాలను,స్వాతంత్ర సమరయోధులు, సంఘ సంస్కర్తలు,సమాజంలో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వ్యక్తుల జీవితచరిత్రలను,వర్తమాన అంశాలు,వాటి విశ్లేషణలు తెలుసుకోవడానికి ప్రయత్నిస్తూ, తమకు సమయం దొరికినప్పుడల్లా కుటుంబసభ్యులతో చర్చిస్తూ,చైతన్యము అవ్వాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ఎందరో మేధావులు,రచయితలు,కవులు ఎన్నోరకాల పుస్తకాలను రచించారు.పుస్తకపఠనం ద్వారా ఎంతో నైపుణ్యాన్ని పొందవచ్చు. కారణాలు ఏమైనప్పటికీ దురదృష్టవశాత్తు కాలక్రమేణా పుస్తక పఠనంపై రోజురోజుకు ఆసక్తిని కోల్పోతున్నారు.ఇలాగైతే భవిష్యత్ లో పెనుప్రమాదం వాటిల్లే అవకాశం ఉన్నది. కావున పిల్లలకు పుస్తక పఠనంపై ఆసక్తి కనబరిచే కార్యకలాపాలకు పూనుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.

*** ప్రస్తుతం ప్రతి గ్రామంలో..!**

యువత గల్లీకో లీడర్ గా చలామణవుతూ రాజకీయనాయకులకు అనుచరులుగా మారుతున్నారు.కానీ నిర్దిష్ట లక్ష్యాలు లేకుండా కేవలం తాత్కాలిక తాయిలాలకు ఆశపడుతూ, ఒకరిపై మరొకరు పగలు, ప్రతీకారాలు ఏర్పరచుకొని విభిన్నరకాల సమస్యలబారిన పడుతున్నారనడంలో ఎలాంటి అనుమానం అక్కరలేదు. రాజకీయాల పట్ల ఇలాంటి అభిరుచి కనబరిచే యువత ముందు రాజకీయ అంశాలపైన పరిపూర్ణ జ్ఞానవంతులై సమాజ శ్రేయస్సు,సంక్షేమం,అభివృద్ధికి పాటుపడుతూ,నిస్వార్థ,నిష్పక్షపాత,అవినీతి రహిత సమాజానికి దోహదపడే నాయకుల చెంతకు చేరి బలం చేకూర్చే విధంగా పాటుపడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

*** ప్రజాస్వామ్యపాలనలో ఎన్నికయ్యే పాలకవర్గం**

ప్రజలకు జవాబుదారితనంతో పని చేయాల్సిన అవసరం ఉన్నది.అలాగే "అడగనిదే అమ్మయినా అన్నం పెట్టదు" అనే సామెత మాదిరిగా ప్రతి ఒక్కరూ న్యాయపరంగా ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవల్సిన అవసరం ఉన్నది.కావున ఆధోరణిలో అడుగులువేయాలి.ఎప్పుడైతే సమాజంలోప్రతిఒక్కరికి రాజకీయచైతన్యం కలిగి తమ హక్కుల సాధనలో పోరాట పటిమనుచూపుతూ,అభివృద్ధికి పాటుపడే ప్రభుత్వాలను ఎన్నుకుని, అనుక్షణం అప్రమత్తంచేస్తూ, నిస్వార్థంగా ప్రతి ఒక్కరికీ మేలు జరిగేవిధంగా,అర్హత కలిగిన వారందరికీ నిష్పక్షపాతంగా ప్రభుత్వ ఫలాలు అందేవిధంగా పాటుపడుతూ యువత ముందుకు సాగాలని ఆశిద్దాం.!

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు డ్యూయల్ డిస్క్ వితరణ

ప్రజా జ్యోతి. నవంబర్ 24 : నిజమబాద్ జిల్లా జక్రాన్ పల్లి మండలం తొర్లికొండ గ్రామంలో క్రీడాదాత, విద్యాదాత శ్రీ ఏనుగు దయానంద్ రెడ్డి గారు ఈరోజు ఉదయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ కు 30 డ్యూయల్ డిస్కులు వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మా పాఠశాలకు సుమారు రెండు లక్షల విలువగల 30 డ్యూయల్ డెస్క్ లు అందించినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ గత సంవత్సరం స్పోర్ట్స్ మెటీరియల్, ఈ సంవత్సరం కంప్యూటర్స్, సైన్స్ ల్యాబ్ మెటీరియల్ కూడా అందజేశారని గుర్తు చేశారు, ఇవన్నీ కూడా పాఠశాల విద్యార్థులకు విద్యాభివృద్ధిలో ఎంతగానో కృషి చేస్తాయన్నారు. పాఠశాల అవసరాలని



దయానంద రెడ్డి కి తెలియజేసిన జై డి రాజ్ కుమార్ కి మరియు చిట్టాపూర్ గణేష్ కి అభినందనలు తెలియజేశారు. పాఠశాలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్న శ్రీ ఏనుగు దయానంద రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, డాక్టర్ నరసింహారావు, సునీత, మాలతి, కృష్ణ, మర్కంటి గంగా మోహన్, గౌతమి, ఓఎస్ శేఖర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సందర్భంగా విద్యార్థులు మరియు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.



## డిసెంబర్ 3న జరిగే సిఐటియు జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయండి

*** సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**

కామారెడ్డి ప్రతినిధి, నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : కామారెడ్డి జిల్లా కేంద్రంలో డిసెంబర్ 3న జరిగే సిఐటియు మూడో జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఈ సభలకు జిల్లా నలుమూలల నుండి కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు ఈ మహాసభల్లో గత కార్యక్రమాలను సమీక్షించుకుని రానున్న కాలంలో జరిగే ఉద్యమ రూపాన్ని నిర్మించుకునేందుకు ఈ మహాసభలో చర్చిస్తామన్నారు ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను , కాంట్రాక్టు ఉద్యోగులను రోడ్డున పడేసే చర్యలకు పాల్పడుతునాయని అన్నారు కార్మికులు తమ హక్కుల సాధన కోసం సమస్యల పరిష్కారం కోసం సంఘం ఏర్పాటు చేసుకొని సమ్మెలు ధర్నాలు పోరాటాలు నిరసనలు వ్యక్తం చేసే హక్కు తొలగిస్తూ కేంద్ర ప్రభుత్వం నూతన లేబర్ కోర్టులను కొత్త చట్టాలను తీసుకొచ్చి కార్మికులు పోరాడి ప్రాణాలర్పించి తీసుకొచ్చిన పని గంటల విధానాన్ని తొలగిస్తూ దేశంలో ఉన్న లక్షలాది మంది కార్మికులను పొట్టలు కొట్టే పని బిజెపి ప్రభుత్వం చేస్తుందని అందుకే ఈ విధానాలను ప్రతిఘటించే అవసరం ఉందన్నారు కాబట్టి జిల్లాలో ఉన్న కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ నిరసనను వ్యక్తం చేస్తూ ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ముదాం అరుణ్ కుమార్ రాజనర్సు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలకు చీరలను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

మాచారెడ్డి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిణీ చేస్తున్నటువంటి ఇంద్రమ్మ చీరలను ఎస్సీ,ఎస్టీ మైనార్టీ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ హలీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతల బుచ్చిరెడ్డి సోమవారం అక్కాపూర్ గ్రామంలో మహిళలకు చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజలింగం గ్రామ అధ్యక్షులు కురుమచంద్రన్, యూత్ అధ్యక్షులు యుగేందర్, వడ్ల దేవరాజు, మోత్కు నారాయణ,నీరటి శ్రీనివాస్, సాకలి బాలయ్య, దేవరాజు, దేవయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ ల కుటుంబాలకు భీమా చెక్కుల అందజేత

*** జిల్లా ఎస్పీ యం.రాజేష్ చంద్ర**



కామారెడ్డి ప్రతినిధి నవంబర్ 24. (ప్రజాజ్యోతి) : ఈ సంవత్సరం జరిగిన రెండు దుర్ఘటనల్లో ప్రాణాలు కోల్పోయిన పోలీసు సిబ్బంది కుటుంబాలకు కోటి రూపాయల ఇన్సూరెన్స్ ప్రయోజనాలను అందజేశారు. విధి నిర్వహణలో మార్చి నెలలో గాంధారి పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ వడ్ల రవికుమార్ రాత్రి విధుల్లో ఉండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినాడు అదే విధంగా ఏప్రిల్ నెలలో పిట్లం పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ కె. భూచ్చయ్య చారి రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పోలీస్ సాలరీ ప్యాకేజ్ స్కీమ్ కింద ప్రతి కుటుంబానికి ఒక కోటి చొప్పున ఇన్సూరెన్స్ చెక్కులను జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వారి బృందంతో కలిసి జిల్లా పోలీస్ కార్యాలయంలో అందజేశారు. జిల్లా ఎస్పీ శ్రీ యం. రాజేష్ చంద్ర ఈ సందర్భంగా మాట్లాడుతూ— పోలీస్ సిబ్బంది తమ శాలరీ ఖాతాలను పోలీస్ సాలరీ ప్యాకేజ్‌లోకి మార్చుకోవడం ఎంతో అవసరమని సూచించారు. అనుకోని ఘటనల సమయంలో కుటుంబాలకు ఆర్థిక భరోసా అందించేందుకు ఈ ప్యాకేజీ ఎంతగానో సహాయపడుతుందని పేర్కొన్నారు. అలాగే, ఇన్సూరెన్స్ రూపంలో లభించే మొత్తాన్ని పిల్లల భవిష్యత్తు విద్యా అవసరాలు మరియు కుటుంబ అవసరాల కోసం సమర్థవంతంగా వినియోగించుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు. విధి నిర్వహణలో ప్రజల రక్షణ కోసం ప్రాణాలను పణంగా పెట్టి సేవచేసిన కానిస్టేబుల్లు స్వర్గీయ రవికుమార్ మరియు భూచ్చయ్య చారి సేవలను స్మరించుకుంటూ, వారి కుటుంబాల భవిష్యత్తు భద్రత కోసం వారి కుటుంబాలకు పోలీస్ శాఖ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కేవలం రెండు నెలల్లోనే స్వర్గీయ రవికుమార్ భార్య సౌఖ్య ని డిపిఓలో జూనియర్ అసిస్టెంట్‌గా నియమించినట్లు జిల్లా ఎస్పీ వెల్లడించారు. అలాగే, స్వర్గీయ రవికుమార్ భార్య సౌఖ్య మరియు బుచ్చయ్య చారి భార్య రుక్మిణి —ఎస్బిఐ బ్యాంక్ ద్వారా తమ కుటుంబాలకు అందిన ఆర్థిక సహాయానికి జిల్లా ఎస్పీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కె. నరసింహా రెడ్డి, ఎస్బిఐ బ్యాంకు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కే. లింగనాయక్, సూపరింటెండెంట్ ఎస్. కే. జమీల్ అలీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ మధుసూధన్, జూనియర్ అసిస్టెంట్ అపూర్వ పాల్గొన్నారు.




## యాంటీ డ్రక్స్ పైన విద్యార్థులకు అవగాహన

ఎల్లారెడ్డి, నవంబర్24 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో విశ్వ హిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నాశ ముక్త్ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమంపై ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహేష్, ఎక్సైజ్ శాఖ సీఐ షాకీర్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల సమాజంలో వచ్చే దుష్పరిణామాలు,ఆరోగ్య సమస్యల గురించి విద్యార్థులకు వివరించారు. చాలామంది యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి వారి భవిష్యత్తును నాశనం చేస్తుందని కాబట్టి విద్యార్థులు అవగాహన కలిగి ఉండి అప్రమత్తంగా ఉండాలని విద్యార్థుల గురించి హితవు పలికారు. యువత దేశానికి పట్టుకొమ్మలని వారు మంచి ఆలోచనలు కలిగి ఉండాలని సమాజాభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలని విద్యార్థులకు సూచించారు.ఒక వ్యక్తి డ్రగ్స్ కి అలవాటు అయితే మాన్పించడం చాలా కష్టమని డ్రగ్స్ వినియోగం వల్ల ఆ వ్యక్తి ఏం చేస్తాడో తనకే తెలియదని, మత్తులో నిద్రిస్తాడని, క్రూరమైన ఆలోచనలు కలిగి ఉంటాడని తెలియజేశారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్టు అనుమానం వచ్చినా, విక్రయిస్తున్నట్టు తెలిసిన పోలీసులకు సమాచారం అందివాలని అప్పుడు మాత్రమే డ్రగ్స్ రహిత సమాజం సాధ్యమవుతుందని అన్నారు. విద్యార్థులు, సామాన్య ప్రజలు పోలీసు వారికి తమ వంతు సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. కుటుంబాలు ఆరోగ్యంగా ఉంటే సమాజం ఆరోగ్యంగా ఉంటుందని సమాజం ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పదంలో పయనిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మున్సిపల్ కమిషనర్ మహేష్ కుమార్, ఎల్లారెడ్డి ఎక్సైజ్ సీఐ షకీద్, ఎల్లారెడ్డి ఎల్లారెడ్డి పోలీస్ శాఖ ఏ ఎస్ఐ దేవ్ గౌడ్, దేవి హాస్పిటల్ డాక్టర్ యశ్వంత్ రామచంద్ర, మోడల్ హై స్కూల్ ప్రిన్సిపల్ గాంధీ, విశ్వహిందూ పరిషత్ ఎల్లారెడ్డి అధ్యక్షులు నవీన్ గారు, తులసి దాస్, వినోద్, భరత్, రాహుల్, సందీప్ బన్నీ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కల సాకారం..

*** ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు...**

నాగిరెడ్డిపేట్ ,నవంబర్ 24(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని బేజ్జం చెరువు తండా గ్రామానికి చెందిన రామావత్ జెమిని నూతన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని సోమవారం రోజున గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు.కాగా ఈ గృహ ప్రవేశానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులతో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు రామావత్ జెమిని శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో మంజూరైన



ఇల్లు నిర్మాణం పూర్తికావడం లబ్దిదారులు నూతన గృహప్రవేశం చేయడం ఎంతో సంతోషంగా ఉందని ,ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల జీవితాల్లో వెలుగులు నింపుతోందని,గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్ల పేరుతో మోసం చేసిందని ఆరోపించారు.స్వంత ఇల్లు లేని ప్రతి పేద కుటుంబానికి పక్కా గూడు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.అనంతరం బేజ్జం చెరువు తండాకు మంజూరైన బీటీ రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణ పనులు ఇప్పటివరకు చేపట్టక పోవడంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే కు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులైనా ఆర్&బీ డిఈ,పిఆర్ ఏఈ తో చరవాణిలో మాట్లాడి బీటీ రోడ్డు మరియు బ్రిడ్జి నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు విఠల్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య,తాండూర్ సొసైటీ చైర్మన్ ఆకిడి గంగారెడ్డి,మండల యూత్ అధ్యక్షుడు శ్రీరాంగౌడ్,నాయకులు సంజీవులు,బన్నీ,ధనుంజయ్,గోప్య, వర్య నాయక్,పీర్యా నాయక్,వసూరం తదితరులు పాల్గొన్నారు.



*** ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారురాలు జెమిని..**

ప్రజా ప్రభుత్వంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు సహకారంతో తమ సొంత ఇంటి కల సహకారం అయిందని సంతోషం వ్యక్తం చేస్తూ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఆడపిల్ల పెళ్లికి ఆర్థిక సహాయం

*** షేక్ ఫైజుద్దీన్**

రామారెడ్డి నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రంలోని రంగంపేట గ్రామానికి చెందిన సామాన్య స్వచ్ఛంద సేవకుడు కులమతాలకు అతీతంగా తాము చేస్తున్న సేవలు ఎనలేనివి. ఇందులో భాగంగా నిరుపేద కుటుంబానికి సంబంధించిన ఆడబిడ్డ పెళ్లికితల వంత సహాయాన్ని షేక్ ఫైజోద్దీన్ సాకలి బాలయ్య కూతురు పెళ్లి సందర్భంగా షేక్ ఫైజోద్దీన్ అల్ మరహబ సూపర్ మార్కెట్ రంగంపేట్ తన సహృదయంతో 5000/ఐదు వేల రూపాయలు వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఇందుకుగాను వారి కుటుంబం షేక్ ఫైజోద్దీన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వెటర్ లు పంపిణీ

*** స్వచ్ఛంద సేవకుడు షేక్ ఫైజోద్దీన్**

రామారెడ్డి నవంబర్ 24 (ప్రజాజ్యోతి) : రామారెడ్డి మండల కేంద్రం లోని రంగంపేట్ గ్రామపంచాయతీ పరిధిలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛందంగా స్వెటర్లు, క్యాప్స్ పంపిణీ చేసిన షేక్ ఫైజోద్దీన్ సోమవారం రంగంపేట వాస్తవ్యులు షేక్ ఫైజోద్దీన్ ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి విద్యార్థులకు మొత్తం 50 మందికి 20,000 రూపాయల విలువైన స్వెటర్లు మరియు క్యాప్ లను విరాళంగా అందించారు. తీవ్రమైన చలి కారణంగా విద్యార్థులు ఇబ్బంది పడకూడదని ఫైజోద్దీన్ తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ పంపిణీ



చేసినందుకు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్ మరియు విద్యార్థులు ఫైజోద్దీన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం ఏప్రిల్ లో ప్రాథమిక పాఠశాల రంగంపేటకు రంగులు వేయించడానికి ఫైజోద్దీన్ 27,000 ఆర్థిక సహాయం అందించి ఇట్టి విషయంపై గ్రామస్తుల మన్ననలు పొందారు. గ్రామ అభివృద్ధికి తాను ఎల్లవేళలా సాయశక్తుల కృషి చేస్తానని రంగంపేట గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లడానికి అందరితో కలిసి అభివృద్ధికి తోడ్పడతానని నా వంతు సహాయాన్ని ఎల్లప్పుడు కృషి చేస్తానని తెలిపారు.



# బస్టాండ్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేయాలి

*** ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న ...**

నాగిరెడ్డిపేట్, నవంబర్ 24 (ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తు పనులను త్వరితగతిన పూర్తి చేసి,ప్రయాణికులకు అందుబాటులోకి తెలవాలని ఆర్టీసీ ఆర్ఎం జ్యోత్స్న కాంట్రాక్టర్ కు ఆదేశించారు.సోమవారం మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ మరమ్మత్తు పనులు సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా మరమ్మత్తు పనుల్లో ఆలస్యం అవ్వడంపై కాంట్రాక్టర్ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పనులను వేగవంతంగా పూర్తిచేయాలని,బస్టాండ్ మరమ్మత్తు పనులలో నాణ్యత లోపం లేకుండా 45 రోజుల్లో నిర్మాణాన్ని పూర్తి చేసి బస్టాండ్ ప్రారంభానికి మార్గం సుగమం చేయాలని డీఎం రవికుమార్ కు ఆదేశించారు.అలాగే నాగిరెడ్డిపేట్ మీదుగా వెళ్లే బస్సుల వివరాలను డీఎంను అడిగి తెలుసుకున్నారు.ఈ బస్టాండ్ మరమ్మత్తు పనులు 16 లక్షల 79 వేల రుపాయలతో చేపడుతున్నట్లు ఏఈ సూర్య తెలిపారు. ఆమె వెంట డీఈ శ్రీకాంత్,ఆర్టీసీ అధికారులు ఉన్నారు.

# చీఫ్ వార్డెన్ గా ప్రొఫెసర్ కే.రవీందర్ రెడ్డి నియమకం

నిజామాబాద్ రూరల్: నవంబర్, 24 (ప్రజా జ్యోతి) : తెలంగాణ విశ్వవిద్యాలయంలో అర్థశాస్త్ర విభాగం ప్రొ. కె. రవీందర్ రెడ్డిని చీఫ్ వార్డెన్ గా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.యాదగిరిరావు ఆదేశాలమేరకు రిజిస్ట్రార్ ప్రో ఎం యాదగిరి నియామకపు ఉత్తర్వులు అందించారు. అర్థశాస్త్ర విభాగంలో 17 సంవత్సరాల బోధన మరియు పరిశోధన అనుభవం కలిగిన ఆచార్య కే రవీందర్ రెడ్డి తెలంగాణ విశ్వవిద్యాలయంలో



గతం లో చీఫ్ వార్డెన్ గా, ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ గా అనేక అడ్మినిస్ట్రేటివ్ బాధ్యతలతో పాటు అర్థశాస్త్ర విభాగం హెడ్ గా చైర్మన్ బిఓఎస్ గా అకాడమిక్ పదవులు సమర్థవంతంగా నిర్వహించినారు.ప్రస్తుతం సోషల్ సైన్సెస్ డీన్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తన పై నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు వైస్ ఛాన్సలర్ మరియు రిజిస్ట్రార్ గార్ల కు తోటి అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఈ బాధ్యతను సమర్థంగా నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.



# కోటి మహిళలను
## కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఇందల్వాయి (ప్రజా జ్యోతి న్యూస్) నవంబర్ 24 : ఇందల్వాయి మండల కేంద్రంలోని గౌరారం గ్రామంలో ఇందిరా మహిళా శక్తి చీరలను ధర్పల్లి మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి, ఐకెపి డ్వాక్రా మహిళ సంఘాల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళా శక్తి చీరలను మహిళా మణులకు ఇవ్వడం చాలా ఆనందకరంగా ఉందన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కోటి చీరలు పంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి దృఢ సంకల్పంతో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం పట్ల మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.మొదటి విడతగా 65 లక్షల మహిళలకు చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కోటి మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు. ఇకనైనా ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీ పైన తప్పుడు ఆరోపణలు మానుకొని అభివృద్ధికి సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీలు,సిఏలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ
# వారికి దగ్గరవడమే పోలీసుల లక్ష్యం

* **నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి సాయి చైతన్య**




నిజామాబాద్ రూరల్: నవంబర్, 24 (ప్రజా జ్యోతి) : నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో *పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 32 మంది ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ, సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము తెలియజేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను
## లబ్ధిదారులకు పంపిణీ చేసిన రూరల్ ఎమ్మెల్యే



ధర్పల్లి: నవంబర్/ 24 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి లబ్ధిదారులకు డ్రా పద్ధతిన 48 ఇండ్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన రెండు పడకల ఇండ్లను పూర్తి చేసి లబ్ధిదారులకి ఇవ్వలేక కాలయాపన చేసి లబ్ధి దారులను నిండా ముంచిందని అన్నారు. ఇపుడు ఉన్నది కాంగ్రెస్ ప్రభుత్వం అని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి రెండు పడకల గదుల ఇండ్లను పంపిణీ చేస్తున్నామని అన్నారు ప్రతి మనిషికి ఇలు కట్టుకోవాలని ఎన్నో ఏండ్ల కల కలగానే మిగిలిపోకుండా లబ్ధి దారుల కల నెరవేర్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా కోసం ఎన్నో పథకాలను ప్రారంభిస్తూ ముందుకు వెలుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఎన్నో అభివృద్ధి పనులను చేపట్టిందనీ అందులో భాగంగానే లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్స్ లను పంపిణీ చేసిందని అన్నారు. ఈ కార్యకమంలో ధర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాలరాజు, నిజాంబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పు గంగారెడ్డి, చెలిమెల నరసయ్య, సొసైటీ చైర్మన్ లు చిన్నారెడ్డి, జనార్ధన్ రెడ్డి, సుభాష్, సురేందర్ గౌడ్, బొక్కల బాలయ్య, జెసిబి సీను,ఎమ్మార్వో శాంత,ఎంపీడీవో లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# కోనసముందర్ సొసైటీ చైర్మన్ గా
# సామా బాపురెడ్డి

కమ్మర్ పల్లి, నవంబర్ 24, ప్రజా జ్యోతి : కమ్మర్‌పల్లి మండలం కోనసముందర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్‌గా సామా బాపురెడ్డి నేడు పునర్ బాధ్యతలు స్వీకరించారు. సుమారు,రెండు నెలల 20 రోజులు క్రితం జిల్లా, డీసీసీబీ అధికారులు బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని 20 సొసైటీలలో 12 మంది చైర్మన్లు,పాలకవర్గాలను తొలగించిన విషయం తెలిసిందే.ఈ నిర్ణయంపై చైర్మన్లు,డైరెక్టర్లు కలిసి న్యాయస్థానాన్ని ఆశ్రయించగ,సుదీర్ఘ విచారణ అనంతరం కోర్టు వారికి అనుకూలంగా ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు తీర్పు అందిన వెంటనే జిల్లా సహకార శాఖ అధికారులు విడుదల చేసిన ఆదేశాల ప్రకారం బాపురెడ్డి సహా పదవి కోల్పోయిన 12 మంది డైరెక్టర్లు తిరిగి తమ తమ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఆకుల రాజన్న,స్పెషల్ అధికారి బాబురావు,సొసైటీ సీఈవో కార్తీక్,స్థానిక రైతులు పాల్గొన్నారు. తిరిగి బాధ్యతలు చేపట్టిన బాపురెడ్డికి నాయకులు,రైతులు శుభాకాంక్షలు తెలిపారు.

# పేద కుటుంబాలకు పెద్ద సహాయం



ప్రజా జ్యోతి,నవంబర్ 24 : నిజామాబాద్ జిల్లా, జక్రాన్ పల్లి మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ నిధుల నుండి ఎమ్మెల్యే భూపతి రెడ్డి సార్ ఆదేశంతో మన జక్రాన్ పల్లి గ్రామానికి చెందిన సుమారు 12 మందికి రెండు లక్షల 32 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేయడం జరిగింది 1 సునావత్ జ్యోతి కి 25000 2 ఏలేటి సాయమ్మకు 6000 3 ఏలేటి సాయమ్మకు 6000 4 కట్కా మ్ ఎర్ర గంగారంకు 9000 5 కట్కా మ్ ఎర్ర గంగారంకు 9000 6 తల్లపల్లి బాలా గౌడ్ కు 40000 7 అబ్జ నరసింహులుకు 11000 8 నరెడ్ల సత్య గంగుకు 10000 9 మాదవేరి రాజన్నకు 30000 10 మాసన్నపేట శృతికి 52000 11 పైడి మహేందర్ కు 20000 12 పడకంటి రజితకు 14000 సీఎంఆర్ఎఫ్ చెక్కు లను పంపిణీ చేసిన ఎక్స్ ఇన్చార్జి సర్పంచ్ ఎక్స్ ఎంపీటీసీకాట్ పల్లి నర్సారెడ్డి రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సొప్పరి వినోద్ సొసైటీ చైర్మెన్ ఆర్మూర్ గంగారెడ్డి మండల్ కాంగ్రెస్ పార్టీ కార్య దర్శి బంగ్లా వసంత్ రావ్ ఎక్స్ఎంపిటీసీ గడ్డం గంగారెడ్డి గడ్డం సంజయ్ గన్న లక్ష్మణ్ వైస్ ఎంపీపీ జితేందర్ నాయక్ సైకిల్ టెక్స్ అక్బర్ మెంట్రాజ్ పల్లి సురేష్ మాదవేరి శంకర్ బండి సత్యం తిట్ల అనిల్ మండల్ సోషల్ మీడియా కోడినేటర్ నట్టా తిరుపతి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీఎంఆర్ఎఫ్ నిధులను మంజూరు చేసిన ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపినారు

# కేజీబీవి పాఠశాల మరమ్మతులు పనులకు భూమి పూజ



మోర్తాడ్ నవంబర్ 24(ప్రజా జ్యోతి) : ఏర్గట్ల మండల కేంద్రములో కేజీబీవి స్కూల్లో మరమ్మతులు రిపేర్ పనులు తెలంగాణ విద్యాశాఖ సమగ్ర శిక్ష పథకంలో 11 లక్షల నిధుల పనులకు సోమవారం భూమి పూజా గ్రామాభివృద్ధి కమిటీ క్యాషియర్ జుంగల శ్రీనివాస్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ దేవారెడ్డి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెండ్ల రాజారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శివన్నోల్ల శివకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేజీబీవీ స్కూల్ లో సమస్యల మరమత్తులకు నిధులు కావాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి నిజామాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు ధనసరి సీతక్క దృష్టికి తీసుకురావటంతో నిధులు మంజూరు ఇప్పించడంతో గ్రామం తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రైమరీ స్కూల్ కు కూడా రిపేర్ గురించి భవిత పథకం ద్వారా 3 లక్షలు మంజూరు అయినవని త్వరలో పనులు ప్రారంభం అవుతుందని శివకుమార్ తెలిపారు.ఈ కార్యక్రమములో ముస్కు మోహన్ గడ్డం జీవన్ కూరాకుల బొర్రన్న, బద్దం లింగారెడ్డి పన్నాల నర్సారెడ్డి దండేవోయిన సాయన్న సుధానవేణి శ్రీనివాస్ గౌడ్ దండేవోయిన సాయి మదన్నూ చిన్న గంగారాం సున్నపు గణపతి సంఘం గంగాధర్ ఇబ్రహీంపట్నం చిన్న గంగాధర్ గఫూర్ సలీం రాము ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# అనారోగ్యంతో ఉన్న యువకుడికి ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆర్థిక సహాయం

నిజామాబాద్ రూరల్, నవంబర్, 24 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన నిమ్మల భాస్కర్ కుమారుడు అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు. బాధితుడి చికిత్స కోసం ఎమ్మెల్యే రూ.5 లక్షల ఎల్ఓసి (లెటర్ ఆఫ్ క్రెడిట్) మంజూరు చేసి కుటుంబానికి అందజేశారు. అనారోగ్యం బాధిస్తున్న యువకుడి కుటుంబానికి ఈ ఆర్థిక సహాయం ఎంతో ఉపశమనం కలిగించిందని గ్రామస్తులు పేర్కొన్నారు. ప్రజల కష్టసుఖాలకు అండగా నిలుస్తూ వైద్యపరమైన సహాయాన్ని సమయానికి అందించడం భూపతిరెడ్డి గారి స్వభావమని స్థానికులు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి, నాయకుడు తోయేటి వినోద్ పాల్గొన్నారు.

## శ్రీ లొంక రామలింగేశ్వర స్వామి

# ఆలయ రాజగోపుర నిర్మాణానికి దాతల వెల్లు



నిజామాబాద్ రూరల్: నవంబర్, 24 (ప్రజా జ్యోతి) : సిరికొండ మండల కేంద్రానికి ఏడు కిలోమీటర్ల దూరంలో దట్టమైన అడవి గిరికొండల నడుమ దర్శనమిచ్చే పురాతన దేవాలయం శ్రీ లొంక రామలింగేశ్వర స్వామి. ఈ ఆలయ అభివృద్ధి కోసం శ్రీ తల రాతి రాజగోపురం నిర్మాణానికి దాదాపు రూ. 2 కోట్లు వ్యయం అవుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ గతంలో ప్రకటించిన విషయం తెలిసిందే. రాతి కట్టడం కావడంతో ఒక్క రాయి ధరను రూ.101 గా నిర్ణయించి భక్తులను సహకారం అందించాలని కోరగా మంచి స్పందన లభిస్తోంది. ఈ క్రమంలో సోమవారం ఆర్మూర్ రాజారాం నగర్‌కు చెందిన కీర్తిశేషులు శ్రీరామ్ గంగాధర్ కుటుంబం ఉదారంగా ముందుకొచ్చింది. గంగాధర్ గారి కుమారుడైన శ్రీరామ్ అరుణ్ కుమార్ - సింధుజ దంపతులు తమ తండ్రి జ్ఞాపకార్థం 1100 రాళ్లకు గాను రూ.1,11,111 విరాళాన్ని ఆలయ అభివృద్ధి కమిటీకి అందజేశారు. దేవాలయ అభివృద్ధికి ఇది తమ కుటుంబ ధర్మంగా భావిస్తున్నట్టు వారు తెలిపారు. అలాగే కీర్తిశేషులైన గంగాధర్ గారి పెద్ద కుమార్తె కోటగిరి లక్ష్మి ప్రసన్న అల్లుడు నవీన్ కుమార్ (హస కొత్తూరు గ్రామం) కూడా భక్తి భావంతో 150 రాళ్లకు రూ.15,150 ఆలయ కమిటీకి విరాళం ఇచ్చారు.తరువాత గంగాధర్ కుటుంబ సభ్యులు భార్య గోదావరి, కుమారుడు అరుణ్ కుమార్, కోడలు సింధుజ, చిన్న కుమార్తె సిరిపురం రమ్య, అల్లుడు సాయి కృష్ణ స్వామివారి ఆలయంలో అన్నపూజ, ప్రత్యేక పూజలు నిర్వహించి దేవుని దివ్య ఆశీస్సులు పొందుకున్నారు.ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ మాట్లాడుతూ “శ్రీలొంక రామలింగేశ్వర స్వామికి విరాళాలు అందించిన గంగాధర్ కుటుంబం భక్తి భావం ఆదర్శనీయం. దేవుని కటాక్షం ఎల్లప్పుడూ వీరిని అభివృద్ధి పథంలో నడిపించాలని కోరుకుంటున్నాం” అన్నారు. భక్తులు ఎవరైనా విరాళాలు ఇవ్వదలచిన వారు ఆలయ అభివృద్ధి కమిటీ వారి 9492626006, 9676133320, నెంబర్లను సంప్రదించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆవదూత గంగాధర్, బాదాల సంతోష్, గ్యామ శోభన్, తాళ్ల శ్రీనివాస్, నల్లవెల్లి నవీన్, బోయిడి ప్రకాష్, పారిపల్లి రాజుకుమార్, తాళ్ల ధనుంజయ్, శ్రీరామ్ నరేందర్, కట్టాజి (డాక్టర్) లింబాద్రి, శ్రీరామ్ చారి, సైరా ప్రశాంత్, బాదాల నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# చోరీ కేసులో నిందితుడు అరెస్ట్

ఇందల్వాయి, నవంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్): మండల కేంద్రంలోని ఇందల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో గల నల్లవెల్లి గ్రామంలోని తిరుమలయ్య ఆలయంలో ఇటీవల జరిగిన చోరీ కేసులో నిందితుడిని పట్టుకొని సోమవారం అరెస్టు చేసినట్లు సీఐ వినోద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గత నెలలో నల్లవెల్లి గ్రామంలో తిరుమలయ్య గుడి తాళం పగలగొట్టి లోపలికి ప్రవేశించి అమ్మవారి పైన ఉన్న 6, 1/2 గ్రాముల బంగారం పుస్తెలు, హుండీలో ఉన్న 1500 రూపాయలు దొంగతనం చేసి పారిపోయినట్లు ఆయన తెలిపారు. నిందితుడు గురించి గాలించగా మండల కేంద్రంలోని లింగాపూర్ స్టేజి వద్ద పెట్రోలింగ్ చేస్తుండగా అనుమానం వచ్చి నిందితుడిని పట్టుకొని అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఇట్టి కేసుకు సంబంధించి నేరస్థుడు వివరాలు కొత్త సురేష్, తండ్రి లింబయ్య, వయస్సు 37 సంవత్సరాలు ముదిరాజ్ కులంనికి చెందిన వ్యక్తి గా గుర్తించారు. వృత్తి లేబర్ పని నేరస్తుని అదుపులోకి తీసుకొని అతడ్ని విచారించగా అతడి వద్దనుండి 6,1/2 గ్రాముల బంగారం, పుస్తెలు వివో కంపెనీ సెల్ ఫోన్,వెయ్యి రూపాయల నగదు రికవరీ చేసినట్లు ఆయన తెలిపారు. ఏసీబీ ఎల్.రాజా వెంకటరెడ్డి నిజామాబాద్ గారి ఆధ్వర్యంలో ఈ కేసును చేదించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కేసులో ముఖ్యపాత్ర వహించిన ఇందల్వాయి ఎస్సై సందీప్, సిబ్బంది పి. కిరణ్ గౌడ్, ప్రశాంత్, కిషోర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్‌పై అవగాహన

* డిచ్పల్లి పోలీసుల ప్రత్యేక కార్యక్రమం



నిజాంబాద్ రూరల్: నవంబర్, 24 (ప్రజా జ్యోతి) : నిజామాబాద్ రూరల్ డిచ్పల్లి మండలం ఘనపూర్ గ్రామంలో సోమవారం రోజున స్థానిక పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిచ్పల్లి సీఐ కె. వినోద్, ఎస్ఐ ఎండి షరీఫ్ గ్రామ ప్రజలకు, జెడ్పిహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సీసీ కెమెరాల ప్రాధాన్యత గురించి విపులంగా వివరించారు.ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ —“నేటి డిజిటల్ కాలంలో సైబర్ మోసాలు ఎక్కువవుతున్నాయి. అపరిచిత లింకులు, ఫేక్ కాల్స్, డబ్బు అడిగే సందేశాలపై విద్యార్థులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి” అని సూచించారు. అలాగే డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రమాదాలు, ఎన్డిపిఎస్ చట్టం కింద మత్తు పదార్థాల వాడకం, విక్రయం, రవాణా వంటి నేరాలకు వచ్చే శిక్షలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు, గ్రామస్తులు పోలీసుల సూచనలను శ్రద్ధగా విని అవగాహన కార్యక్రమాన్ని అభినందించారు.